

# BEST PRACTICE GUIDE FOR CASE WORKERS

## Providing Assistance in Legal and Court Proceedings to a Child Rescued from Sex Trafficking

In the best interest of the child

GIRLS ADVOCACY ALLIANCE

terre des hommes
stops child exploitation

## Acknowledgement :

The role of case workers is crucial in assisting the victims of trafficking for commercial sexual exploitation and sexual abuse especially the child victims in accessing criminal justice services and in bringing conviction to the traffickers and other perpetrators involved in the crime. Keeping in view of vital role of the case workers, PRERANA organisation with their vast field experience and immense technical expertise has prepared a Practice Guide for case workers who are providing assistance in legal and court proceedings to a child rescued from Sex Trafficking that is too in the best interest of the child. The hand book is profusely equipped with the best practices observed from field level experience along with significant provisions and salient features from concerned laws deals with the above cited issues of child trafficking and child sexual abuse.

We are extremely thankful to Dr. Pravin Patkar Ji and Mrs. Preethi Patkar ji of PRERANA – Mumbai for their auspicious acceptance to translate the Best Practices Guide for Case Workers in Telugu language. Hope this handbook would be so effective and useful for social case workers in assisting the minor victims of sex trafficking and child sexual abuse in coping with legal challenges and to access justice.

## Translation & Prepared by:

HELP

HNo: 24-25-74, Second Floor,
BRTS Road, Durgapuram,
VIJAYAWADA.

## Published by:

RAIDS

#2-4-142, Near old Govt. Junior College,
Pulivendula - 516 390,
Kadapa District, A.P.

# బాలల అక్రమ రవాణా కేసులలో
# బాధిత బాలలకు
# న్యాయ సహాయంతోపాటు న్యాయ
# స్థాన వ్యవహారాల్లో అవసరమైన
# సహాయం అందజేసే విధానం.

## సామాజిక కార్యకర్తలు
## అనుసరించాల్సిన విధానాలు

---

## బాలల ఉత్తమ ప్రయోజనాల కోసం

GIRLS ADVOCACY ALLIANCE

terre des hommes
stops child exploitation



## నేర న్యాయ వ్యవస్థ :

భారత దేశంలో నేర న్యాయ వ్యవస్థ చాలా క్లిష్టమైనది. ప్రాసిక్యూషన్‌కు డాక్యుమెంటరీ/ మెటీరియల్ మరియు భాదితుల మరియు ఇతరుల మౌఖిక సాక్ష్యం కూడా అవసరం ఉంది. అలాగే జ్యుడీషియల్ ఆఫీసర్ (న్యాయాధికారి) ముందు ప్రమాణం చేసి వారి సాక్ష్యాలు మౌఖికంగా చెప్పడం, వెంటనే వారిని డిఫెన్స్ న్యాయవాది క్రాస్ ఎగ్జామినేషన్ చేయవలసి ఉంటుంది. డిఫెన్స్ కౌన్సిల్ చేత క్రాస్ ఎగ్జామినేషన్ జరపబడిన తర్వాతనే ఆ సాక్ష్యం అనుమతించబడుతుంది. బాలల లైంగిక అక్రమ రవాణా కేసులలో హత్య కేసులలో జరిపే విచారణలోలా కాకుండా, బాధితుడి అంచనా విచారణలో అంతర్భాగంగా ఉంటుంది. బాధితులు తమపై జరిగిన లైంగిక దోపిడీ సంఘటనలను స్పష్టమైన వివరాలతో విచారణ అధికారికి స్పష్టముగా వివరించవలసి ఉంటుంది. భాదిత బాలికలు లేదా బాలలకు[1] వారు నివశిస్తున్న ప్రాంతం, అక్కడి పరిస్థితులు మరియు అక్కడి సామాజిక అంశాలు గురించి తెలియనివి కావు. కాని వారు లైంగిక దోపిడీకి గురి అయిన తరువాత ఆ అంశాలు వారిని మరింతగా భయపెడుతున్నాయి[2] అని ఇప్పుడు విస్తృతంగా అంగీకరించ బడింది. అందువలన వాణిజ్య లైంగిక దోపిడీ కేసుల యొక్క ప్రీ ట్రైల్ మరియు క్రైమ్ ప్రొసీజర్స్ తరచుగా వాణిజ్య లైంగిక దోపిడీ నుండి రక్షించ బడిన బాధితులను తిరిగి బాధింప చేయడానికి మరియు అతనిని/ ఆమెను న్యాయం కోరకుండా ఉపసంహరించుకునేలా చేయడంలో అధిక శక్తిని కలిగి ఉన్నాయని గమనించబడింది.

## ఈ పుస్తకం ఆవశ్యకత ఎందుకు?

విచారణలు, ప్రాసిక్యూషన్ మరియు పునరావాసము కల్పించడము అనే అంశాలు పూర్తిగా పరస్పర భిన్నమైనవి. బాధితులకు పునరావాసం కల్పించడం ద్వారా వారు తమ భాధాకరమైన సంఘటన మరచిపోయి తిరిగి కోలుకోవడం జరుగుతుంది.[3] మరోవైపు ప్రాసిక్యూషన్ (విచారణ) దీర్ఘకాలము సాగుతూ ఉ ండటంతో బాధిత బాలలు జరిగిపోయిన సంఘటన గురించి ఖచ్చితమైన వివరాలు అందించగల్గేలా ఎక్కువ కాలం గుర్తుపెట్టుకోవల్సి ఉంటుంది. బాధితులు తాము

1. *Child means a person who has not completed eighteen years of age – Section 2(12) of Juvenile Justice (Care and Protection of Children) Act, 2015*
2. *Dr. Pravin Patkar, Women Trafficking- Realities & Solutions, 2019, Drishti Stree Adhyayan Prabodhan Kendra, Pg. 13*
3. *Ibid*



రక్షించబడిన నాటి నుండి పోలీస్ స్టేషన్లు, కోర్టు ప్రాంగణాలు మరియు ఇతర తెలియని భయంకరమైన ప్రదేశాల సందర్శనలు ఈ దీర్ఘకాలిక విచారణ ముగిసే వరకు కొనసాగుతాయి. సాధారణంగా కేసులు విచారణ నెలలు, సంవత్సరాల తరువాత చివరి దశకు చేరుకున్నప్పుడు, ఇది తరచుగా బాధిత బాలల దిన చర్యకు భంగం కల్గిస్తుంది. కోర్టు విధానాల సంక్లిష్టత బాధితులను మరియు వారి కుటుంబ సహాయక వ్యవస్థలను కూడా భయపెట్టవచ్చు. కోర్టు వ్యవస్థను అర్ధం చేసుకోవడంలో ప్రాసిక్యూషన్ వారు బాధిత బాలలను సిద్ధం చేయలేకపోవడం మరియు చివరి నిముషములో వాయిదాలు పడటం వలన బాధిత బాలలు ఈ కోర్టు ప్రక్రియలో ఇబ్బందులను అర్ధం చేసుకొనే పరిస్థితి లేనందున వీరు చివరి దాకా కొనసాగటం కష్టతరం చేస్తుంది. అలాగే లైంగిక దోపిడీకి గురి అయిన బాధిత బాలలను లైంగిక దోపిడీకి గురి అయినప్పుడు సంభవించిన గాయం గురించి లేద పడిన బాధలు గురించి పదే పదే గుర్తు తెచ్చుకుంటూ మాట్లాడవలసి రావడం నిజంగా వారికి చాలా ఇబ్బందికరంగాను మరియు కష్టంగానూ ఉంటుంది. సాధారణంగా కోర్టులో సాక్ష్యం ఇచ్చేటప్పుడు బాలల్లో నెలకొనే ఆందోళనకు తోడు నిందితుడిని ఎదుర్కొనే భయం, న్యాయమూర్తి గంభీరమైన ఉనికి, డిఫెన్స్ కౌన్సిల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, స్టెనోగ్రాఫర్ మరియు పోలీసులు అందరూ కలిసి చేసే ఆర్భాటం బాలలపై గణనీయమైన వత్తిడిని కలిగిస్తాయి.

కోర్టు వాతావరణమునకు ఆందోళన చెందుతున్న బాధిత బాలలు ఇతరులుతో తమ భావాలను పంచుకోవడము ద్వారా కొంత మేరకు వారి ఆందోళన తగ్గించవచ్చు. కానీ ఆ వ్యక్తులు బాలల మనస్థత్వము అర్ధం చేసుకొని సున్నితంగా వ్యవహరించే వ్యక్తి అయి ఉండాలి.

నిందితులపై క్రిమినల్ ప్రాసిక్యూషన్ చర్యల ద్వారా లైంగిక అక్రమ రవాణాకు గురైన బాలలకు సహాయం అందించే స్వచ్ఛంద సంస్థలు మరియు సామాజిక కార్యకర్తలకు అవసరమైన సమాచారం అందజేసి వారికి తగిన నైపుణ్యాలు అందచేయడమే ఈ పుస్తకం ప్రధాన లక్ష్యం. కోర్టు విచారణ (ప్రాసిక్యూషన్ ట్రయల్ ప్రాసెస్) ప్రక్రియను బాగా అర్ధం చేసుకునే వ్యక్తి ద్వారా ఈ విధానాలగురించి



బాధితులకు (ఆమెకు/అతనికి) ముందుగానే తెలియజేస్తే, వారికి తమ ఆందోళన నుంచి కొంచెం ఉపశమనం కల్గుతుంది ఫలితంగా భాదిత బాలలకు కోర్టు ప్రక్రియ పట్ల సానుకూలతను కొంత పెరుగుతుంది. ఫలితంగా బాలల హక్కులకు విఘాతం కల్పించని వ్యవస్థను అనుసరించాల్సిన అవసరం ఏర్పడి చట్టపరమైన ప్రక్రియలో విచారణకు ముందుగాని, ఆ తర్వాత గాని బాలలు హక్కుల ఉల్లంఘన జరగకుండా ఈ వ్యవస్థ కాపాడుతుంది.

వ్యాపార లైంగిక దోపిడీ కోసం జరిగే మానవ అక్రమ రవాణా నిరోధ క్రమంలో సుమారు రెండు దశాబ్దాల క్షేత్ర స్థాయి అనుభవం గలిగిన సంస్థల సామాజిక కార్యకర్తలకు ఒక గైడ్‌గా ఉపయోగపడాలని ఉద్దేశ్యంతో, లైంగిక దోపిడీ కోసం అక్రమ రవాణాకు గురైన/ రక్షించబడిన బాధిత బాలలకు తగిన సహాయ సహకారాలు అందజేసేందుకు మేము చేస్తున్న ఒక చిన్న ప్రయత్నమే ఈ చిరు పుస్తకం.

**ఈ పుస్తకం ప్రచురణ ముఖ్య ఉద్దేశ్యం:** ప్రధానంగా అక్రమ రవాణా కేసు విచారణ సందర్భంగా బాధిత బాలలకు రక్షణగా సేవలు అందించే స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు మరియు కేస్ వర్కర్స్[4] ఈ పుస్తకంను వినియోగించుకోవచ్చు. బాధిత బాలలకు సమగ్రమైన సామాజిక సేవలను, సహాయాన్ని అందించే వ్యక్తిని అంతర్జాతీయ ప్రమాణాలను బట్టి “సామాజిక కార్యకర్త” లేదా “సోషల్ కేస్ వర్కర్” అనే పదాలతో గాని పిలుచుకోవచ్చు. లైంగిక నేరాల నుండి బాలలను రక్షించడానికి రూపొందించిన (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్ – 2012 (పోక్సో) చట్టంలోని నిబంధన 7 ప్రకారం బాలల సంక్షేమ కమిటీ ఆ కేసు ప్రారంబం నుండి విచారణ దశ పూర్తి అయ్యేవరకు బాధిత బాలలకు సహాయపడటానికి సహాయక వ్యక్తిని (సపోర్ట్ పర్సన్)[5] నియమించాల్సి ఉంటుంది. సోషల్ కేస్ వర్కర్లు తాను సహాయం అందించవలసిన బాధిత బాలలకోసం నియమించబడిన “సపోర్ట్ పర్సన్” తో పాటు బాధిత బాలలకు

4. *Rule 2(iii) of Maharashtra State Juvenile Justice (Care and Protection of Children) Rules, 2018 defines case worker as a representative from a registered voluntary or non-governmental organisation who shall accompany the child to the Board or the Committee and may perform such tasks as may be assigned to him by the Board or the Committee;*
5. *Rule 2(1)(f) of POCSO Rules defines Support Person as a person assigned by a Child Welfare Committee, in accordance with subrule(8)of rule 4,to render assistance to the child through the process of Investigation and trial, or any other person assisting the child in the pre-trial or trial process in respect of an offence under the Act*



సహాయపడే ఇతర వ్యక్తులతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే ఈ కోర్టు వెబ్‌సైట్స్ ద్వారా ఎప్పటికప్పుడు కోర్టు వాయిదాల తేదిని గుర్తించి బాధితురాలికి తెలియజేయడం నుండి ప్రారంభమై మరింత క్లిష్టమైన పునరావాసం బాధితురాలికి కల్పించేందుకు వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకొంటూ బాధితురాలికి పూర్తి రక్షణ, సంరక్షణతో పాటు న్యాయ సహాయం అందించే వరకు వీరి బాధ్యతలు ఉంటాయి. బాలల రక్షిత గృహాలలో[6] (చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్) "సోషల్ కేసు వర్కర్స్"గా పని చేస్తున్న సిబ్బందిని కూడా "సపోర్ట్ పర్సన్స్"గా బాలల సంక్షేమ కమిటీలు నియమించి వారి ద్వారా బాధిత బాలలకు సమగ్ర సహాయ సేవలు అందించవల్సిందిగా కోరవచ్చు. బాధ్యతవహించే వ్యక్తులకు (డ్యూటీ-బేరర్లు) ఈ పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

బాలల సంక్షేమం దృష్ట్యా వారి సంరక్షణ కోసం ఈ పుస్తకంలో ఇచ్చిన సలహాలను కేసులవారీగా (కేస్-టు-కేస్) అవసరాన్నిబట్టి ఉపయోగించవచ్చు. మేము ఈ పుస్తకాన్ని బాలల సంక్షేమం, అభివృద్ధి మరియు సంరక్షణ దృష్టిలో ఉంచుకొని మాత్రమే మీ ముందుకు తీసుకొని వస్తున్నాము.

**వినతి :** ఈ చిరు పుస్తకాన్ని మూడు భాగాలుగా విభజించాము. మొదటి విభాగం లో చట్టంలో పేర్కొన్న అంశాలే ప్రస్తావించినందున ఎలాంటి భేధాభిప్రాయాలకు తావులేకుండా వాటిని తప్పనిసరిగా అందరూ పాటించాలి. మిగిలిన రెండు భాగాలు క్షేత్రస్థాయిలో గమనించిన కొన్ని ఉత్తమ పద్ధతులను అనుసరించి విభజించాము. ఇందులో ఒకటి విధానాల పరమైన పద్దతులు కాగా, మరొకటి బాలలులో వ్యవహరించే విధానం/ వారితో మసలుకోవలసిన రీతులను సూచిస్తాయి.

- *ముఖ్యంగా గమనించవలసినది ఏమంటే ఈ పుస్తకంలోని అంశాలు భారతదేశపు న్యాయ స్థానం యొక్క సంక్షిష్టమైన తీరు తెన్నులను ఆధారంగా రూపొందించబడినప్పటికీ, అత్యంత సంపూర్ణంగా కూలంకషంగా అనుసరించినట్లు చెప్పలేం. ఇది క్షేత్ర స్థాయిలోని అనుభవాలను ఆధారంగా రూపొందించబడి మరియు చట్టాలలోని వివిద సెక్షన్లు ఉటంకిస్తూ అనుసరించదగ్గ ఉత్తమ పద్దతులను ఎంపిక చేసి ముందుకు తేవడం జరిగింది.*

6. *Section 2(21) of the JJ Act, 2015 defines "child care institution" as Children's Home, open helter, observation home, special home, place of safety, Specialised Adoption Agency and a fit facility recognized under this Act for providing care and protection to children, who are in need of such services*



వ్యభిచారం కోసం అక్రమరవాణా మరియు వ్యాపార లైంగిక దోపిడి కేసుల్లోనూ బాధిత బాలికలను రక్షించబడినప్పుడు అందుకు కారకులైన వారిపై లైంగిక నేరాలనుంచి బాలల సంరక్షణ కోసం రూపొందించిన పోక్సో – 2012 చట్టంలోని నిబంధనలను కూడా వర్తింపజేయాల్సిఉంటుంది కనుక ఈ పుస్తకంలో తరచుగా వాటి ప్రస్తావన జరుగుతూ ఉంటుంది. ఈ చట్టం ప్రకారం బాలలకు సంబందించిన కేసుల విచారణకు ముందు ఆ తర్వాత కూడా అన్ని దశలలోను బాలలకు సహాయపడే వ్యక్తి (సపోర్ట్ పర్సన్) సహకారం తీసుకోవడానికి పోక్సో చట్టంలోని నిబంధనలు అవకాశం కల్పిస్తున్నాయి. ఇలాంటి కేసుల్లో సహాయకారిగా ఉండేందుకు ఒక ప్రత్యేక ఏజెన్సీని నియమించినట్లయితే ఈ పోక్సో చట్టం ప్రకారం వారి పాత్రలు మరియు బాధ్యతల గురించి కేసు వర్కర్స్ క్షుణ్ణంగా అర్ధం చేసుకొని ఆ విధంగా నడుచుకొనేందుకు వీలు కల్గుతుంది. అంతేగాక కొన్ని సందర్భాలలో కేసు వర్కర్లునే... సపోర్టింగ్ పర్సన్‌గా నియమించినట్లయితే ఈ పుస్తకంలోని సమాచారం ప్రకారం వారు ఆ బాధిత బాలలకు సహాయపడటానికి వీలు కల్గుతుంది.

మరో ముఖ్య విషయం ఏమిటంటే ఒకవ్యక్తి చిన్నతనంలోనే, అంటే 18 సంవత్సరాల వయసులోపు రక్షించబడి తర్వాత ఆ కేసును న్యాయస్థానంలో విచారణకు వచ్చినప్పుడు ఆ వ్యక్తి వయస్సు 18 ఏళ్లు దాటి ఉన్నప్పుడు ఆ వ్యక్తిని బాలుడు గానే గుర్తించడం జరుగుతుంది. కనుక ఈ పుస్తకంలో అంతటా బాలలు అనే పదాన్ని ఉపయోగించడం జరిగింది.





# ఒకటో భాగం

## తప్పక అనుసరించాల్సిన విధానాలు:

## చట్టప్రకారం తప్పనిసరిగా చేయవలసినవి



ఈ విభాగంలో పేర్కొన్న విధానాలు బాలల హక్కుల గురించి వివిధ చట్టాలలోని వివిధ సెక్షన్లలో పేర్కొన్న సూచనలకు అనుగుణంగా రూపొందించడం జరిగింది. ఇందులో కొన్ని నిబంధనలను బాధ్యులైన అధికారులు తప్పనిసరిగా అనుసరించవలసి ఉండగా, మరికొన్ని నిబంధనలను తమ అభీష్టానుసారం అమలుచేసే విధంగా చట్టం అవకాశం కల్పించింది. అయితే బాధ్యులైన అధికారులు తమ అభీష్టానుసారం ఏ నిబంధన అయినా అమలుచేయకుండా వదిలేసినప్పుడు దానికి కారణాలు తెలియజేయాల్సిఉంటుంది. అదే సమయంలో కేసు వర్కర్స్ ఆ వదిలి వేయబడిన నిబంధన ఎందుకోసం రూపొందించబడింది, ఆ నిబంధన వలన ఆ బాధిత బాలలకు జరిగే మంచి ఏమిటి అనే అంశం ఆ అధికారికి వివరించాల్సి ఉంటుంది. చట్టంలో రూపొందించిన నిబంధనలను అధికారులు తప్పక అనుసరించాలి. అలా అనుసరించని పరిస్థితుల్లో వారి పై అధికారికి పిర్యాదు చేయవచ్చు.

1. **సపోర్ట్ పర్సన్ నియామకం :** లైంగిక నేరాల నుండి బాలలకు రక్షణ కల్పించే చట్టం 2012 (పోక్సో చట్టం) లోని నాలుగో నిబంధనలో తొమ్మిదో ఉప నిబంధన క్రింద స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్ లేదా స్థానిక పోలీసులు “సపోర్ట్ పర్సన్” నియామకం చేయవల్సినదిగా ప్రత్యేక న్యాయస్థానంను కోరవచ్చు. అలాగే నియామకం సంబందించిన ఉత్తర్వులు వారి పోలీసు స్టేషన్స్‌కు తప్పక అందేలా చూడాలి.

2. **కేసు గురించిన సమాచారం:** విచారణ అధికారి కేసు దర్యాప్తు లేదా కోర్టు విచారణ తేదీలు, తదుపరి వాయిదా తేదీల సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకొంటూ ఉండాలి.

*__చట్టం:__ బాలలతోపాటు వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకులు లేదా బాలలకు నమ్మకం ఉన్న వ్యక్తి ని లేదా ఆ బాలుడు/ బాలికకు “సపోర్ట్ పర్సన్” ను నియమించినచో ఆ వ్యక్తికి స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్ (SJPU) లేదా స్థానిక పోలీసులు నిందితుల అరెస్టుతో సహా వివిధ పరిణామాల గురించి సమాచారం అందించాలి. అలాగే అవసరమైన దరఖాస్తులు దాఖలు చేసే విధానం, కోర్టు వాయిదాలతో పాటు, ఇతర కోర్టు ప్రొసీడింగ్స్ వంటివి వారికి ఎప్పటికప్పుడు తెలియపరుస్తూ ఉండాలి.*

7. *Rule 4(11) of POCSO Rules, 2012*
8. *Rule 4(8) of POCSO Rules, 2012*



3. పోక్సో చట్టం రూల్స్-2012 లోని రూల్ 8 (4) ప్రకారం ఆ బాధిత బాలలకు "సపోర్ట్ పర్సన్" గా నియమించబడిన వ్యక్తి బాధిత బాలుడు/ బాలిక కు కోర్టులో ఎలా మెలగాలో తెలియపర్చి కోర్టులో ఎలా మాట్లాడాలి, ఎలా ప్రవర్తించాలి అనే విషయాలు తెలియపర్చి తరువాత వారికి పూర్తిగా తెలుసునని నిర్ధారించుకోవాలి. ఉదాహరణకు, బాలుడు/ బాలిక తన వాంగ్మూలం ఇచ్చే సమయంలో లేదా సాక్ష్యం నమోదు చేసే సమయంలోను, అలాగే న్యాయమూర్తి ముందు కేసుకు సంబంధించిన పూర్తి వాస్తవాలను పేర్కొనేలా చూడాలి.

***చట్టం:*** *న్యాయ ప్రక్రియలో తన పాత్ర, భాధ్యతలను గురించి సపోర్ట్ పర్సన్ బాధిత బాలుడు/ బాలికకు ముందుగానే తెలియజయాలి.*

4. **ప్రత్యేక కోర్టుల అధికారాలు:** పోక్సో చట్టం-2012 లోని సెక్షన్ 33 కింద పోక్సో కేసులలో అనుసరించాల్సిన విధానాన్ని పేర్కొనడం జరిగింది. ఈ చట్టాన్ని అమలు చేసే అధికారం సెక్షన్ 28 కింద ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టులకు ఉంటుంది. ఆ అధికారాలు ఏమిటో కొన్ని ఈ క్రింద పేర్కొనడం జరిగింది. వీటి గురించి తెలుసుకోవడం కేస్ వర్కర్ కు ఎంతో ఉపయోగపడుతుంది.

   (i) బాలలను నేరుగా ప్రశ్నించి పరీక్షించేందుకు ప్రాసిక్యూషన్, డిఫెన్స్ న్యాయవాదులిద్దరికీ అనుమతి లేదు. అది పూర్తిస్థాయి (ఎగ్జామినేషన్-ఇన్-చీఫ్) విచారణ సమయంలో పరీక్షా విధము గానీ, క్రాస్ ఎగ్జామినేషన్ లేదా తిరిగి పరీక్షించాలని అనుకొన్నప్పుడు కావచ్చు. ప్రాసిక్యూషన్ మరియు డిఫెన్స్ న్యాయవాదులు తమ ప్రశ్నలను ముందుగా కోర్టుకు తెలియజేస్తే సదరు కోర్టు న్యాయమూర్తి ఆమేరకు బాలలను ప్రశ్నిస్తారు.[9] బాలల గౌరవానికి హాని కలిగించే లేదా బాలుడు/ బాలిక మానసిక స్థితిని ప్రభావితం చేసే ఏవైనా ప్రశ్నలను అడకుండా నిలిపివేశేందుకు పోస్కో చట్టం కోర్టును అనుమతిస్తుంది.

   (ii) విచారణ సమయంలో బాలలకు తరచూ విరామం ఇవ్వడానికి కోర్టు అనుమతించవచ్చు.[10]



*9. Section 33(2) of POCSO Act, 2012*
*10. Section 33(3) of POCSO Act, 2012*

(iii) ప్రత్యేక కోర్టులో విచారణ సందర్భంగా బాలలకు సంబంధించిన కుటుంబ సభ్యులను అనుమతించడం ద్వారా స్నేహపూర్వకమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రయత్నిస్తారు. కుటుంబ సభ్యుడు, సంరక్షకుడు, స్నేహితుడు లేదా బంధువు, లేదా బాలలకి నమ్మకం లేదా విశ్వాసం కలిగిన వ్యక్తులు ప్రత్యేక కోర్టులో హాజరుకావచ్చు.[11] దీనివల్ల బాలలు కోరుకున్నారు గనుక వారి సౌలభ్యం కోసం కోర్టులో హాజరయ్యేందుకు కేసువర్కర్ కు కూడా హక్కు లభిస్తుంది. కుటుంబ సభ్యుడు, సంరక్షకుడు లేదా బంధువులను ప్రత్యేక కోర్టులోనికి అనుమతించడంలో చట్టం లక్ష్యాన్ని అర్థం చేసుకోవడం కూడా అవసరం. బాలల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి సౌకర్యవంతంగా ఉండేందుకే చట్టంలో ఈ అంశానికి ప్రాధాన్యత కల్పించారు. అంతేగాని, వ్యాపార లైంగిక దోపిడీ నుండి రక్షితులైన బాధితుల కేసులలో కొన్ని సార్లు కుటుంబ సభ్యుల పాత్ర కూడా ఉంటుంది, ఇందులో బాలలు అక్రమ రవాణాకు/ లేదా లైంగిక దోపిడీకి గురికావడం వెనుక ఒక్కోసారి కుటుంబ సభ్యుల పాత్ర ఉన్నపుడు కూడా అలాంటివారిని కోర్టులోకి అనుమతించడం బాలలకు ఏమాత్రం మంచిది కాదన్న విషయం గమనించాలి.

(iv) కోర్టులో సాక్ష్యం చెప్పడానికి పదేపదే పిలవబడకుండా ఉండే హక్కు బాలలకు ఉంది.[12] బాధిత బాలలకు గౌరవంను దెబ్బతీయడం, వారి గుణగణాలను కించ పరిచేలా, వారి వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడం, అలాగే దూకుడుగా ప్రశ్నించడాన్ని కూడా అనుమతించకుండా అన్నివేళలా బాలల గౌరవాన్ని కాపాడవల్సి ఉంటుంది.[13]

5. **నిందితులతో కలయిక ఉండకూడదు :** పోక్సో చట్టం, 2012 లోని సెక్షన్ 36 ప్రకారం భాదిత బాలల సాక్ష్యాలను రికార్డ్ చేసే సమయంలో నిందితుడు కోర్టులో ఆ సాక్ష్యాన్ని వినేలా మాత్రమే చూడాలి. అంతేకాని అదే సమయంలో నిందితునితో బాలలకు ఏవిధమైన కలయిక, చర్చలు, సంప్రదింపులు జరగకుండా నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. బాలల వాంగ్మూలం పై వారి న్యాయవాదితో సంప్రదించాలి తప్ప నేరుగా బాధిత బాలలతో సంప్రదించే అవకాశం ఇవ్వరాదు. కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ చట్టం, 1973 లోని

11. *Section 33(4) of POCSO Act, 2012*
12. *Section 33(5) of POCSO Act, 2012*
13. *Section 33(6) of POCSO Act, 2012*



సెక్షన్ 273 లో పేర్కొన్న విధంగా సాక్ష్యాలను రికార్డ్ చేసే విధానం దీనికి మద్దతు ఇస్తుంది.

***చట్టం:*** *పద్దెనిమిది సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్న బాలిక అత్యాచారం లేదా ఇతర లైంగిక నేరాలకు గురైన సందర్భంగా వారి సాక్ష్యం నమోదు చేసుకునేటప్పుడు ఆమెకు నిందితుడు ఎదురుపడకుండా చూసేందుకు, అదే సమయంలో నిందితుల క్రాస్ ఎగ్జామినేషన్ హక్కును నిర్ధారించేందుకు కూడా కోర్టు తగిన చర్యలు తీసుకొంటుంది.*

***చట్టం :*** *రెస్క్యూ సమయంలో నిందితులు, బాధితుల మధ్య దృష్టి, ధ్వని విభజన ప్రాముఖ్యతపై ప్రేరణ వర్సెస్ మహారాష్ట్ర*[14] *కేసులో గౌరవ న్యాయమూర్తి రంజనా దేశాయ్ నొక్కిచెప్పారు. బాధితులను రెస్క్యూ చేసే సందర్భంగా నిందితులను, బాధితులను వెంటనే వేరుచేసి వేర్వేరు వాహనాల్లో తరలించాలని ఆ బాధ్యత స్పెషల్ పోలీస్ అధికారులు చేపట్టాలని ఆదేశించారు.*[15] *బాధితుల మానసిక స్థితిపై ప్రతికూల ప్రభావాన్ని తగ్గించడానికి, విచారణకు ముందస్తు, అలాగే విచారణ జరిగే ప్రక్రియలో కూడా నిందితులకు దూరంగా వారి దృష్టి, ధ్వని నుంచి బాధితులను వేరుచేసే పద్ధతి చాలా ముఖ్యమైనది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 215 ప్రకారం మహారాష్ట్రలోని అన్ని దిగువ న్యాయస్థానాలు ముంబై హైకోర్టు తీర్పునకు కట్టుబడి ఉండాలి అని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.*[16]

6. **వీడియో -కాన్ఫరెన్సింగ్ :** బాధితులు, నిందితులు ఒకరిని మరొకరు చూసుకోకుండా ఎదురుపడకుండా ఉండటానికి వీలుగా వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లేదా ఒకే దృశ్యమాన అద్దాలను ఉపయోగించి లేదా కర్టన్లు లేదా ఏదైనా ఇతర పరికరాలను ఉపయోగించడం ద్వారా భాదిత బాలల వాంగ్మూలాన్ని నమోదు చేసుకునేందుకు పోక్సో చట్టం, 2012 లోని సెక్షన్ 36 (2) కోర్టుకు అధికారాన్ని ఇస్తుంది.

***చట్టం:*** *మహారాష్ట్ర ప్రభుత్వం వర్సెస్ డాక్టర్ ప్రఫుల్ బి. దేశాయ్, మరొకరి కేసులో*[17] *సుప్రింకోర్టు వీడియో-కాన్ఫరెన్సింగ్ ద్వారా సాక్ష్యాల నమోదును*

*14. Criminal Writ Petition No. 1694 of 2003, Bombay HC*
*15. Ibid, point 3(h) and (i)*
*16. Dr. BS Chauhan, Former Judge of Supreme Court of India – Law of Precedent*
*17. AIR 2003 SC 2053*



*సమర్ధించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్, 2000, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, 1872 లోని నిబంధనలకు కూడా అదే వర్తిస్తుందని తెలియజేస్తుంది.*

7. **రహస్య విచారణలు :** పోక్సో చట్టం, 2012 లోని సెక్షన్ 37 ప్రకారం బాలలకు నమ్మకం లేదా విశ్వాసం ఉన్న ఏ వ్యక్తి సమక్షంలోనైనా రహస్య విచారణ (ఇన్ కెమెరా) జరిపే అవకాశం ఉంది. (ఆ బాలుడు/ బాలిక కోసం కేసు వర్కర్ లేదా సపోర్ట్ పర్సన్‌లను నియమించి ఉంటే వారి సమక్షంలో కూడా ఇన్ కెమెరా విచారణ చేపట్ట వచ్చు) అయితే ఈ విచారణ సందర్భంగా అనుమతిలేని అనధికార వ్యక్తులెవరూ హాజరుకాకుండా జాగ్రత్త వహించాలి.

8. **అనువాదకుడు/అర్ధాన్ని వివరించేవారు :** పోక్సో చట్టం, 2012 లోని సెక్షన్ 38 ప్రకారం అవసరమైనప్పుడు బాలల సాక్ష్యాలను వాగ్మూలం రికార్డ్ చేయడానికి ఒక అనువాదకుడిని లేదా అర్ధాన్ని వివరించే వారిని నియమించే అధికారాన్ని కోర్టుకు ఇస్తుంది. అలాగే ఏదైనా మానసిక లేదా శారీరక వైకల్యం ఉన్న బాలల కోసం ఒక ప్రత్యేక భోదనా నైపుణ్యాలు కల్గి ఉన్న వారిని నియమించే అధికారం కూడా ఈ నిబంధన కల్పిస్తుంది. కాబట్టి అటువంటి అవసరాల్లో ఈ నిబందన (ప్రొవిజన్)ను తప్పక వినియోగించుకోవాలి.

9. **గోప్యత :** జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్) చట్టం, 2015 (ఇకపై జేజే యాక్ట్, 2015 గా ఈ పుస్తకంలో పేర్కొనడం జరిగింది.) ప్రకారం బాలల కేసులకు సంబందించిన విచారణ, దర్యాప్తు లేదా న్యాయ ప్రక్రియను ఎటువంటి మిడియా, సామాజిక మాధ్యమాల ద్వారా బహిర్గతం చేయడాన్ని నిషేధిస్తుంది.[18] బాలలకు సంబందించి వారి వ్యక్తిగత విషయాలు, వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లకుండా గోప్యత వహిస్తూ, రక్షణ, సంరక్షణ కల్పించాలని జెజె యాక్ట్ 2015 ప్రాథమిక సూత్రాలలో పేర్కొనడం జరిగింది.[19] పోక్సో చట్టం కూడా బాలల గుర్తింపును బహిర్గతం చేయడాన్ని నిరోధిస్తుంది. అలాగే కేస్ వర్కర్స్ కూడా బాధిత బాలలకు సంబందించి సమాచారం అందించడం, మీడియాలో ప్రచురణకు వీలుగా ప్రకటనలు ఇవ్వడం లేదా బాలల గుర్తింపును బహిర్గతం చేయడం కూడా చట్టం ప్రకారం శిక్షార్హమైన నేరమని గుర్తించాలి.[20]

*18. Section 74 of JJ Act, 2015*
*19. Section 3(xi) of JJ Act, 2015*
*20. Section 23(2), Section 24(), Section 33(7) of POCSO Act, 2012*





# రెండో భాగం

## అనుసరించదగిన ఉత్తమ పద్ధతులు - విధానపరమైనవి :



1. పోక్సో  నిబంధనల చట్టం 2012 లోని రూల్ 4(7) నిబంధనల కింద బాలల సంక్షేమ కమిటీ ఎవరైనా వ్యక్తి /ఏదైనా ప్రభుత్వేతర సంస్థ ప్రతినిధిని, బాలల గృహంలోని అధికారి లేదా బాలల రక్షణ విభాగంలోని ఒక వ్యక్తిని "సపోర్ట్ పర్సన్‌గా" నియమించవచ్చు. అటువంటి ఉత్తర్వులు బాలల సంక్షేమ కమిటీ ఇచ్చినట్లు నిర్ధారణ చేసుకొని, వెంటనే ఆ విషయాన్ని ముందుగా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు, బాలల కోర్టుకు[21] ఈ విషయాన్నీ తెలియజేయవలసిన బాధ్యత పోలీసులపై ఉంటుంది. కానీ చాలాసందర్భాల్లో పోలీసులు ఈ నిబంధన పాటించడం లేదని క్షేత్రస్థాయి అనుభవాలు ద్వారా వెల్లడవుతుంది.

2. "కేస్ వర్కర్" బాలల సంక్షేమ కమిటీ జారీ చేసిన ఉత్తర్వులను ఎల్లప్పుడూ తమరి వెంట ఉంచుకోవాలి. ఒకవేళ మరొకరిని "సపోర్ట్ పర్సన్" గా నియమించినట్లయితే అతడు కూడా అలాంటి ఉత్తర్వులను వెంట ఉంచుకునేలా చూడాలి. బాలల సంక్షేమ కమిటీ బాధిత బాలల కోసం సామాజిక–న్యాయపరమైన మద్దతు, పునరావాసం కోసం లేదా మరే రకమైన ఉత్తర్వులు జారీచేసిన వాటిని కూడా తమ సేకరించి ఒక కాపి తమ వద్ద ఉంచుకోవాలి.

3. బాలల సంక్షేమ కమిటీ జారీ చేసిన వివిధ ఉత్తర్వులను న్యాయమూర్తికి తెలియజేయవలసి ఉంటుంది. ఎందుకంటే సపోర్ట్ పర్సన్‌గా నియమితులైన వ్యక్తి అర్హత (లోకస్ స్టాండీ) గురించి డిఫెన్సు న్యాయవాది కోర్టులో ప్రశ్నించే అవకాశం ఉంటుంది

4. సాక్ష్యం చెప్పడం కోసం ఎప్పుడు వెళ్లాల్సి ఉంటుందో, విచారణ తేదీలు, వాయిదాలు ఎప్పుడు ఉంటాయో బాధిత బాలలకు ముందుగానే తెలుసో లేదో నిర్ధారించుకోండి. ముందుగా వారికి ఆ సమాచారం తెలియడం వల్ల తమను తాము  సిద్ధం చేసుకోవడానికి బాలలకు తగినంత సమయం అవసరం. చివరి క్షణంలో వారికి తెలిస్తే వాళ్లు ఆందోళనతో గందరగోళంలో పడే అవకాశం ఉంటుంది.

*21. Rule 4(9) of POCSO Rules, 2012*



- *బాలుడు లేదా బాలిక[22] బాలల సంరక్షణ గృహాలలో ఉండవచ్చు లేదా కుటుంబానికి అప్పగించవచ్చు. ఒకవేళ ఆ బాలలు “బాలల సంరక్షణ గృహాలలో ఉంటున్నట్లు అయితే ఆ బాలుడు/ బాలిక కు కేసు వర్కర్ లేదా సపోర్ట్ పర్సన్‌గా నియమించబడిన వ్యక్తి వివరాలు ఆ బాలల సంరక్షణ గృహాలలోని సిబ్బందికి కూడా తెలియజేయండి. ఒకవేళ సంరక్షణ గృహాల నుంచి వారి కుటుంబ సభ్యులకు ఒప్పగించినట్లు అయితే వారికి తెలియజేయండి.*

5. బాలలను సంరక్షణ గృహంలో ఉంచిన బాలలను కోర్టులో హాజరుపరచడానికి బాలల సంక్షేమ కమిటి నుంచి ఆయా బాలల సంరక్షణ గృహాల వారు ముందుగా అనుమతి ఉత్తర్వులు పొందవల్సి ఉంటుంది. అందువల్ల బాలల సంరక్షణాలయంలో ఉన్న బాలుడు/ బాలికను దర్యాప్తు/ విచారణ కోసం పిలిపించేటప్పుడు కోర్టు ఉత్తర్వుల ప్రతిని బాలల సంక్షేమ కమిటికి కూడా ఒక కాపి పంపవలసిన ఆవశ్యకతను కేసువర్కర్ పోలీస్ దర్యాప్తు అధికారికి ముందుగా తెలియజేయవలసి ఉంటుంది.

6. బాలలను వారి కుటుంబానికి అప్పగించే సందర్భంలో ఆ బాలుడు/ బాలిక జనన ధృవీకరణ పత్రం, పాఠశాల వదిలివేసే ధృవీకరణ పత్రం, తాము ఆ బాలుడు/ బాలిక తల్లిదండ్రులము అని రుజువుచేసే పత్రాలు, ఆధార్ వంటి గుర్తింపు కార్డులు/ పత్రాలు వంటివి తీసుకుని రావలసి ఉంటుందని కుంబ సభ్యులకు తెలియజేయండి. చాల సందర్భాల్లో తామే ఆ బాలల తలిదండ్రులమని రుజువు కావాలని అధికారులు కోరుతుంటారు.

- బాలల అక్రమ రవాణా/లేదా వ్యాపార లైంగిక దోపిడీకి వారి కుటుంబ సభ్యులతో సంబంధం లేని సందర్భాల్లో మాత్రమే బాలలను వాళ్ళ కుటుంబ సభ్యులుకు అప్పగించడం జరుగుతుంది.

7. ఒకవేళ బాలల సంరక్షణ గృహాలలో నివసిస్తున్న బాలల విషయంలో వేరే కేసువర్కర్‌ను సహాయకుడిగా నియమించబడి పునరావాసంలో సహాయ

22. *There is a possibility of the case worker either belonging to the child care institution, or a different case worker from an external organization has been appointed to assist the case worker of the child care institution in the process of rehabilitation.*



పడవలసివస్తే, ఆ బాలల సంరక్షణ గృహంలో అధికారులు/ బాధ్యులుతో[23] చర్చించి ఆ కేసుకు సంబందించిన అవసరమైన వివిధ డాక్యుమెంట్స్ గురించి అధికారులు, కేసు దర్యాప్తు అధికారులతో చర్చించాలి. అలాగే ఆ బాలల సంరక్షణ గృహం అధికారులు ద్వారా ఎస్కార్ట్ కోసం మెమో వంటివి అందాయో లేదో తెలుసుకోవాలి. అలాగే ముందుగా బాలల సంక్షేమ కమిటీ వారి నుంచి బాలలను కోర్టుకు తీసుకొని వెళ్ళేందుకు అనుమతి పత్రం తీసుకోవాలి. ఈ డాక్యుమెంట్స్ అన్ని ఒక జెరాక్స్ కాపి కేసు వర్కర్ వెంట ఉంచుకోవాలి.

- *బాధిత బాలలను కోర్టు విచారణకు తీసుకెళుతున్నప్పుడు ఆ బాధిత బాలుడు లేదా బాలికకు సంబందించి అన్ని డాక్యుమెంట్స్‌తో పాటు బాలల సంక్షేమ కమిటి ఉత్తర్వులు కూడా ఒక కాపి తమ వెంట తీసుకొని వెళ్ళాలి.*

8. దీనికితోడుగా బాలలకు కోర్టు వాయిదా తేదీని, క్రిమినల్ ప్రాసిక్యూషన్ లో విధానపరమైన చర్యల గురించి ముందే తెలియజేయడం వల్ల వారితో సాధారణ ఆందోళన లేదా ఆశ్చర్యం, దిగ్భ్రాంతి వంటివి కలగుండా మానసిక ఒత్తిడులను తగ్గించవచ్చు. బాలునికి ఈ వ్యవస్థ పనితీరును ఈ క్రింది విధంగా తెలియజెప్పవచ్చు:

- బాధితుల సహాయ కార్యక్రమంలో భాగంగా బాధిత బాలలకు ముందుగా తగిన తర్ఫీదునివ్వడం అనేది కూడా భాగము ఇందువల్ల బాధితులకు ఈవిధానం, దాని వెనుకఉన్న కారణాలు, దానివల్ల రానున్న ఫలితాలు గురించి ముందుగా తెలియపర్చడం జరుగుతుంది.

- **వాంగ్మూలం/సాక్ష్యం నమోదు స్థాయి:** బాధిత బాలుడు/ బాలిక సమయం సందర్భం లేకుండా లేదా ముందస్తు సమాచారం లేకుండా ప్రతి వ్యక్తికి కేసు వాస్తవాలు వెల్లడిస్తారనుకోవడం పొరపాటు. అందువల్ల బాలలకు వారినుంచి మనం ఏమి కోరుతున్నామో ఎటువంటి సమాచారం ఆశిస్తున్నామో ముందుగానే వారికి వివరించడం మంచిది

*23. This term may include the Child Welfare Officer and Person-in-charge (Superintendent) as defined in the Maharashtra State Juvenile Justice (Care and Protection of Children) Rules, 2018*



9. బాలలకు ఎగ్జామినేషన్–ఇన్–చీఫ్, క్రాస్‌ఎగ్జామినేషన్ వంటి పదాలు, వాటి స్వభావాన్ని వివరించడం కూడా చాలా ముఖ్యం, ముందుగా సాక్షిని ప్రవేశపెట్టే న్యాయవాది సాక్షిని ప్రశ్నించడమే ఎగ్జామినేషన్–ఇన్–చీఫ్ కాగా ఆ తర్వాత ముద్దాయి తరుఫన న్యాయవాది, (డిఫెన్సు లాయర్) సాక్షిని ప్రశ్నించడమే క్రాస్–ఎగ్జామినేషన్ అంటారు అని వివరించాలి.

10. తమ వెంట రక్షణ కోసం సాదాదుస్తులు ధరించిన మహిళా పోలీసు కానిస్టేబుల్ (డబ్ల్యూపీసీ), పోలీస్ యూనిఫాం దుస్తులు ధరించిన ఇతర అధికారులు కూడా తనవెంట అండగా ఉంటారని బాధిత బాలలకు తెలియజేయాలి. అంతేగాక చట్టాన్ని అమలు చేసే అధికారం కలిగిన పోలీసుల పాత్ర విధులను గురించి కేసువర్కర్ బాధిత బాలలకు స్పష్టంగా అర్థం అయ్యేలా వివరించాలి. వారిని చూసి బాలలు భయపడాల్సిన అవసరంలేదని వివరించాల్సి ఉంటుంది. పోలీసు అధికారులు సాదా దుస్తులను ధరించడం వల్ల బాలలకు స్నేహపూర్వకమైన వ్యవస్థల ఏర్పాటు కోసమని వారికి అర్థం అయ్యేలా వివరించాలి.

11. ఒక నిర్దిష్ట సమయంలో వాంగ్మూలం లేదా ఎగ్జామినేషన్ రికార్డ్ చేస్తారని తెలియగానే ఆ విషయాన్ని ఆ బాలుడు/ బాలికకు తెలియజేయడమే వివేకవంతమైన చర్య. ఉదాహరణకు: ఒక మేజిస్ట్రేట్ మధ్యాహ్నం నిర్ధిష్టమైన సమయానికి మాత్రమే వాంగ్మూలం నమోదు చేస్తారు అని సమాచారం తెలిస్తే కేస్ వర్కర్ బాలలతో ఆ సమయానికి కొంచెం ముందుగా కోర్టుకు చేరుకుంటే వారికి చాలా సమయం ఆదా అవుతుంది.

12. కోర్టు గది సంఖ్య ముందుగానే తెలుసుకుని నిర్ధారించుకోండి. లేదంటే బాలుడు/ బాలిక కోర్టులో ఏదో కోల్పోయినట్లు అనిపించడం, ఆందోళన చెందుతున్నట్లు కనిపిస్తుంది.

13. కోర్టు కార్యకలాపాలు స్థితిని గురించి తెలుసుకోవటానికి కేస్ వర్కర్ సపోర్ట్ పర్సన్‌ను కూడా సంప్రదించవచ్చు. కేసు వాయిదాల ప్రక్రియను ఆన్‌లైన్‌లో

*24. AIR 2004 SC 3566*



తనిఖీ చేయడానికి కేస్ వర్కర్‌కు తగిన  శిక్షణ ఇవ్వవచ్చు.

14. న్యాయమూర్తి వేరేవిధంగా ఆదేశిస్తే తప్ప బాలలను ఎప్పుడు వదలకుండా అన్ని సమయాల్లో విశ్వసనీయమైన వ్యక్తి పర్యవేక్షణంలో ఉంచాలి. ఆ బాలుడు/ బాలిక అసౌకర్యంగా భావించినప్పుడు, ఒంటరిగా ఉండటానికి ఇష్టపడకపోతే, బాలల రక్షణ, సంరక్షణ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని మినహాయింపు ఇవ్వమని న్యాయమూర్తిని కోరవచ్చు.

15. రహస్య విచారణ (ఇన్ కెమోరా) సమయంలో బాలలతో కలిసి ఉండటానికి ఒక సహాయకుడిని అనుమతిస్తారు కానీ వారు సాక్ష్యం ఇచ్చే సమయంలో బాలల భావోద్వేగ మద్దతు కోసం అతడు ఏదైనా మాట్లాడడం మాత్రం నిషిద్ధం. అంతేగాకుండా ముఖ కవళికలు, హావభావాల వంటి సంజ్ఞల రూపంలో సంకేతాలు తెలిసినా చేసినా ఆ వ్యక్తిని న్యాయస్థానం నుండి బయటికి పంపడం జరుగుతుంది. న్యాయస్థానంలో బాలలు సాక్ష్యం లేదా నేరుగా వాంగ్మూలం ఇచ్చేటప్పుడు వారితో ఎలాంటి సమాచారాన్ని పంచుకోరాదు. న్యాయస్థానంలో బాలలకు కనిపించే కోణంలో కూర్చోకుండా ఉండడమే మంచి పద్ధతి.

16. విచారణ సమయంలో ఒక ప్రైవేట్ న్యాయవాదిని నియమించుకోవడానికి బాలలకు (సాక్షికి) హక్కు ఉందని, ఆ ప్రైవేట్ న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కు సహకరించగలడని కేసువర్కర్ బాలలకు, వారి ప్రస్తుత సంరక్షకులకు కూడా ముందుగా తెలియజేయాల్సి ఉంటుంది.

***నోట్:*** *గతంలో న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను ఉటంకపరస్తూ లైంగిక వేధింపులకు గురైన వారి సాక్ష్యానికి సంబంధించి అనుసరించాల్సిన కొన్ని మార్గదర్శకాలను సూచించాయి. ఇందులో సాక్షి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, అలఖ్ అలోక్ శ్రీవాత్సవ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా వంటి రెండు*

*25. AIR 2004 Sc 3566*





# మూడో భాగం

## క్షేత్రస్థాయి అనుభవాల నేపథ్యంలో బాలలకు సంబంధించి అనుసరించాల్సిన ఉత్తమ విధానాలు



*ముఖ్యమైన కేసులలో వచ్చిన తీర్పులను పేర్కొనవచ్చు. బాధితులు, సాక్షుల రక్షణ సేవలు గురించి మరింత సమాచారం పొందడానికి కేస్ వర్కర్స్ న్యాయ సంబంధమైన వెబ్ సైట్లలో పై తీర్పులను చదవవచ్చు.*

1. సున్నితమైన తన వ్యక్తిగత వివరాలను వ్యక్తులతో పంచుకోవద్దన్న బాలల కోరికను (బాలల సంరక్షణా గృహాలు, శిశు లోని బాధిత బాలలను వారి సిబ్బందితో సహా) అందరూ గౌరవించాలి.

2. బాధిత బాలలను వారి కుటుంబానికి అప్పగించినప్పటికీ అవసరమైనప్పుడు పోలీసు రక్షణ కోసం ఆదేశాలు జారీ చేయమని బాలల సంక్షేమ కమిటీని కోరవచ్చు.

3. కోర్టుకు వెళ్లడానికి అక్కడినుంచి తిరిగి రావడానికి రక్షితమైన మరియు సులభమైన మార్గాన్ని ఎంచుకుని ప్రయాణానికి ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కోర్టుకు ప్రయాణ మార్గం, ప్రయాణానికి తీసుకొనే సమయం రవాణావిధానం గురించి బాధిత బాలలకు ముందుగానే తెలియజేయాలి. సంరక్షణ గృహాలలో ఉంటున్న బాలలు లేక కుటుంబానికి అప్పగించిన బాలలు విషయంలోను ఇది వర్తిస్తుంది.

4. బాలల సౌకర్యార్థం/ సౌలభ్యం కోసం వివిధ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను వారికి ముందుగానే వివరించాలి.

5. కోర్టు లోపలిభాగంలో రద్దీ ఉంటుంది గనుక బాలల తమకు సౌకర్యార్థం లేతరంగు దుస్తులు ధరించమని కోరడం మంచిది.

6. కోర్టు కార్యకలాపాలు రోజంతా కొనసాగవచ్చని, అది పూర్తికావడానికి నిర్ణీత సమయం లేదని బాలలకి ముందుగానే తెలియజేయాలి. బాలలు వేచివుండవలసిన సమయంలో వారి కాలక్షేపం కోసం కొన్ని కథల పుస్తకాలు, సరళమైన పజిల్స్ లేదా వీడియో గేమ్స్‌తో కూడిన బాలల-స్నేహపూర్వక కిట్‌ను తమ వెంట కోర్టుకు తీసుకెళ్లడం వివేకవంతమైన చర్య అని సూచించవచ్చు. అలాగే బాలల ఆకలిదప్పులతో ఇబ్బందిపడకుండా మంచినీళ్ల, చిరుతిండి పదార్థాలు తీసుకెళ్లడం మంచిది.



*బాలల–స్నేహపూర్వక కిట్ బాలలు ఆసక్తుల ఆధారంగా ఒక్కొక్కరికి ఒక్కొక్కలాగా భిన్నంగా ఉంటుందని అర్థం చేసుకోవాలి. కేసువర్కర్ వివిధ వస్తుసామాగ్రితో ఉన్న కిట్ ఒకదానిని సిద్ధంగా ఉంచుకుని వాటిలో ఆమె బాలలు ఏది ఇష్టపడతారో అడిగి తెలుసుకోవచ్చు. ముఖ్యంగా లైంగిక వేధింపుల బాధితులు అప్పుడప్పుడు తమ ఉనికిని మర్చిపోయి ఒంటరిగా ఎదో ధ్యాసలో ఉంటారు. అటువంటి వారితో కలగొలుపుగా ఉంటూ ప్రాథమిక చికిత్సా పద్ధతిలో వారు తిరిగి తమ ఉనికి పొందటానికి తగిన చర్యలు తీసుకోవాలి. అలాగే కొన్ని కేసులు విచారణ సమయానికి వ్యక్తి పెద్దవాడవుతాడని గుర్తించి వ్యక్తి వయస్సును దృష్టిలో ఉంచుకుని మార్గదర్శకాలను సవరించుకోవాలి.*

7. కోర్టులో ఎవరి వైఖరి / ప్రవర్తన ఎలాఉన్నా భయపడకూడదని బాలలకి ముందుగానే వివరించాలి. ముఖ్యంగా, డిఫెన్స్ లాయర్ ప్రశ్నించే తీరుతో కొంతమంది బాలలు బెదిరిపోతుంటారు కనుక అలా బెదిరిపోరాదని ధైర్యం చెప్పాలి.

8. కోర్టులో కొన్ని విషయాలు చెప్పడానికి బాలలు కొన్ని సందర్భాల్లో ఇష్టపడకపోవచ్చు. అంతమాత్రం చేత వారు శత్రు సాక్షిగా (హోస్టయిల్) మారిపోయారని భావించరాదు. బాలలు కొన్ని సమయాల్లో వాస్తవాలన్నింటిని వెల్లడించాలనుకుంటారు కాని ఆ విషయాలను పెద్దగా లేక గట్టిగా చెప్పలేకపోతారు. అందువల్ల వారు చెప్పాల్సిన విషయాలు ధైర్యంగా చెప్పేందుకు వారికి సహాయపడటం చాలా ముఖ్యం.

9. బాలల వ్యక్తిత్వాన్ని కించపరచడాన్ని చట్టము నిషేధించినప్పటికీ కొన్నిసార్లు దానిపైనే దూకుడుగా ప్రశ్నించడం, జరుగుతుంది. బాలలపై ప్రతికూల ప్రభావాన్నిచూపే ప్రశ్నలు వేయడం, వాటికి సమాధానాలు చెప్పితీరాలని డిఫెన్స్ న్యాయవాది డిమాండ్ చేయడం జరుగుతుంటుంది. నిందితులను కాపాడేందుకు వారి తరపున వాదించే డిఫెన్స్ న్యాయవాది ప్రశ్నించే తీరును వ్యక్తిగతంగా తీసుకోకూడదని బాలలకి ముందుగానే తెలియజేయాలి. నిందితులతరపున వాదించాల్సి వున్నందున ఆయన తన పాత్రకు



అనుగుణంగా పని చేస్తున్నాడని ముందుగానే బాలలకు సూచించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. ఇటువంటి సందర్భాల్లో, వాదప్రతివాదాల అనంతరం బాలల కోసం మానసిక–సామాజిక లేదా మానసిక–ఆరోగ్య సహకారాన్ని అందజేసే నిపుణులను అందుబాటులో ఉంచుకోవడం చాలా ముఖ్యం.

10. బాలల సాక్ష్యం/ వాంగ్మూలాన్ని ఖండించడానికి డిఫెన్స్ న్యాయవాది చేసే ప్రయత్నం బాలల్లో అపరాధ భావన కలిగేందుకు దారితీయవచ్చు. కోర్టు విచారణకు ముందు, ఆ తరువాత, కొన్నిసార్లు విచారణ సమయంలో కూడా బాలలకు మానసిక ఆరోగ్య పరిరక్షణకోసం నిపుణుల సహకారం అందుబాటులో ఉంచడం అవసరం.

11. భారతదేశంలో బాలల రక్షణ, సంరక్షణ విషయాల్లో పనిచేసే మానసిక ఆరోగ్య నిపుణుల కొరత కారణంగా, అటువంటి వనరుల లభ్యత కష్టమనిపించవచ్చు. అటువంటి పరిస్థితులలో సమస్యలను పరిష్కరించడానికి కేస్ వర్కర్ శిక్షణ పొందిన మానసిక ఆరోగ్య నిపుణులతో ముందే ఈ అవకాశాలను గూర్చి చర్చించడం ద్వారా కొన్ని చిట్కాలను నేర్చుకుని తనను తాను సిద్ధం చేసుకోవచ్చు.

12. ఒకే కేసులో పలువురు నిందితులు ఉండడం, వారంతా వేర్వేరు న్యాయవాదులను నియమించుకుంటున్నట్టు క్షేత్రస్థాయి అనుభవం వెల్లడిస్తోంది. ఆ విధంగా, ప్రతి నిందితుని తరపున నియమితులైన న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించవచ్చు అయితే కొన్ని సందర్భాల్లో ఒకరి తరపున ఒక న్యాయవాది నిర్వహించిన క్రాస్ ఎగ్జామినేషన్ను అంగీకరించడం ద్వారా ఇతర న్యాయవాదులు తాము ప్రత్యేకంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా సమర్థించుకుంటారు. కాని పలుసార్లు వాంగ్మూలాన్నివ్వవలసి వస్తుందన్న విషయాన్ని బాలలకు ముందుగానే తెలియజేసి అందుకు అనుగుణంగా వారిని ముందుగా సిద్ధపరచాల్సి ఉంటుంది.

13. సాక్ష్యం ఇచ్చే సమయంలోనే రుజువులు కూడా సమర్పించినట్లయితే, బాలలు ముందుగా వాటిని జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతనే వాటి గుర్తింపునకు



సంబంధించి సాక్ష్యం ఇవ్వవచ్చు (ఉదాహరణకు చేతితో రాసిన నోట్ నుండి, దుస్తుల ముక్క వరకు ఏదైనా కావచ్చు). ఏ ప్రశ్నకైనా హడావిడిగా తొందరపడి సమాధానం ఇవ్వనక్కరలేదని బాగా ఆలోచించి గుర్తు చేసుకొని చెప్పవచ్చని బాలలకు ముందుగానే అర్థమయ్యేలా చెప్పాలి.

14. బాధిత బాలలకు ఇష్టం లేనిది ఏదైనా చెప్పించడానికి ఎవరూ బలవంతం చేయకుండా చూసుకోవాలి. బాధితుల పునరావాసం, నిందితుడికి కఠిన శిక్షకు సంబంధించిన విశ్వాసం మధ్య నిరంతర పోరాటం సాగుతూనే ఉంటుంది. కేస్ వర్కర్ ఈ రెండింటి మధ్య ఏదో ఒకటి ఎంచుకోవడానికి బాలలపై ఒత్తిడి లేదా బలవంతం చేయకూడదు. దీనికి సంబంధించి తమకు తెలివైనదిగా తోచిన నిర్ణయం తీసుకునే హక్కు భాదిత బాలలకు మాత్రమే ఉంది.

15. నిందితుడిని చూసి బాలలు తరచూ బాధపడటం లేదా విచారించడం గమనించవచ్చు. అందువల్ల సాధ్యమైనంతవరకు, బాలలకి అనవసరమైన బాధ మరియు ఆందోళన కలిగించకుండా ఉండటానికి గాను నిందితులు నేరుగా బాలలదృష్టిలో పడకుండా అడ్డుకోవడం తెలివైన పని.

*భాదిత బాలలు భిన్నంగా స్పందించవచ్చని గమనించడం ముఖ్యం. బాలలు నిందితులను ఎదుర్కోవలసి వచ్చినందుకు బాధపడవచ్చు లేదా నిందితులను కలవడానికి, వారితో మాట్లాడడానికి ఆసక్తిగా ఎదురుచూడవచ్చు. లైంగిక అక్రమ రవాణా కేసులలో తరచుగా గమనించినట్లుగా, ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు ఆయా బాలలకు తెలిసినవారే అయినప్పుడు సదరు నిందితుడితో మాట్లాడేందుకు ఆసక్తి చూపడం తరచుగా గమనించవచ్చు. అలాంటి సందర్భాల్లో, బాలలు తమ భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడంలో ఇబ్బంది కలుగుతూ ఉంటుంది. బాలల భావోద్వేగాలను ఎలాగైనా అదుపులో ఉంచగల సామర్థ్యాన్ని కేసువర్కర్ సాధించగలగాలి.*



16. వంశపారంపర్యంగా తమ పిల్లలను లైంగిక వ్యాపారంలోకి నెట్టివేసే కొన్ని కమ్యూనిటీలు ఉండడంవల్ల కూడా బాలల అక్రమ రవాణాకు, వ్యాపార లైంగిక దోపిడీకి మార్గం ఏర్పడుతున్నది. అందువల్ల, ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు బాధితుల కుటుంబ సభ్యుడు లేదా బాధితురాలి ప్రియుడు కావడం అసాధారణం ఏమీ కాదు. ఇదే తరచుగా సదరు బాలలకు అన్యాయం జరగడానికి దారితీసి తదుపరి వారు లైంగిక దోపిడీకి గురికావడానికి కూడా కారణమవుతుంది. తనకు తెలిసిన వ్యక్తిని నిందితుడిగా చూడటం వలన లాయా బాలలు బాధపడవచ్చు, అపరాధభావంతో వారికి శిక్ష పడాలని అనుకోకపోవచ్చు. బాధిత బాలల ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడిని సంప్రదించే అవకాశాలు ఉండవచ్చు, అంతేగాక అకస్మాత్తుగా కలిగిన భావోద్వేగాలతో వారితో తిరిగి సంబంధాలు ఏర్పడవచ్చు. ఇలాంటి పరిస్థితులలో కేసువర్కర్ చాలా సున్నితంగా వ్యవహరించాలి. అదే సమయంలో ఆయా బాధిత బాలలను మందలించడమే కాకుండా, నిందితులు బాలల మధ్య సంబంధాలను వెంటనే నిలిపివేసేలా చూసుకోవాల్సి అవసరం ఎంతైనా ఉంది.

17. కోర్టులో విరామ సమయంలో కేసు వర్కర్ బాలలతో పదే పదే కేసు గురించి మాట్లాడడం, బాలలను పదేపదే ప్రశ్నలు అడగడం కొనసాగించరాదు. బాలల మానసిక స్థితికి విరామం ఎంతో అవసరం కాగా ఆ విరామ సమయంలో వారి సౌకర్యంలో జోక్యం చేసుకోకూడదు.

18. విచారణ కొనసాగుతున్నదశలో, ప్రాసిక్యూషన్, డిఫెన్సు వారు తమ ఉద్యోగ విధినిర్వహణపై దృష్టిపెడతారు. ప్రాసిక్యూషన్ వారు నిందితులను దోషులుగా నిలబెట్టి శిక్షించడంపై దృష్టిపెడితే డిఫెన్స్ వారు నిందితులను నిర్దోషులుగా నిరూపించడానికి ప్రయత్నిస్తుంటారు. ఈ బాధ్యతల నిర్వహణపైనే దృష్టి నిలపడం వల్ల వారిరువురి మధ్య తగవులో భాదిత బాలలు బాధపడుతున్నారన్న విషయాన్నీ సులువుగా మరచిపోతారు. న్యాయస్థానంలో జరిగే విచారణలు వల్ల బాధిత బాలలకు ఉత్తమ ప్రయోజనం కల్పించాల్సి ఉంది. అంటే బాలల యొక్క ఉత్తమ ఆసక్తిని నిర్ధారించడం న్యాయమూర్తికి ముఖ్యం కాగా కేసువర్కర్ కూడా అదే విషయంలో జాగ్రత్త వహించాలి.



19. విచారణ తరువాత, కేసు కొనసాగగల వ్యవధిని గురించి, కేసు ఫలితం ఎలా ఉంటుందని బాలలు ప్రశ్నించవచ్చు. ఇలాంటి సమయంలోనే కేసువర్కర్ బాలలకు ఎలాంటి నిర్దిష్టమైన ఫలితం రాబోతుందో ముందుగా వాగ్దానం చేయరాదు. ప్రస్తుత కోర్టులో కేసు ముగిసినప్పటికీ, ఉన్నత న్యాయస్థానంలో అప్పీలు చేసే అవకాశం ఎప్పుడూ ఉంటుందన్న విషయాన్నీ బాలలకి తెలియజేయాలి. అంతిమ తీర్పు ఇవ్వగలిగే శక్తి న్యాయవ్యవస్థకే ఉందని బాలలు తెలుసుకునేలా చేయాలి.

20. ప్రతి బాలుడు/ బాలిక భిన్నంగా ఉంటారని, వేర్వేరు పరిస్థితులలో విభిన్నంగా స్పందించవచ్చునని కేసువర్కర్ గుర్తుంచుకోవాలి. కేసువర్కర్ సరళంగా ఉండాలి, బాలల అభిప్రాయాలకు అనుగుణంగా నడుచుకోవాలి.

21. చివరగా ఏసంఘటన పైన అయినా బాలలతో చర్చించాలి. బాలలను నమ్మించాలని ఎవరు ఏమి చేసినా, బాలలతో ఎవరు ఏమి చేయించాలని కోరుకున్నా ఏది ఏమైనప్పటికీ ఆ సంఘటనలో బాలల తప్పు కాదని నిర్ధారించుకోవాలి. అవసరమైనప్పుడు, ఈ వాస్తవాన్ని భాదిత బాలుడు/ బాలికకు సౌకర్యవంతంగా ఉన్నప్పుడు వారు అర్థం చేసుకునే భాషలో సౌకర్యవంతంగా పునరుద్ఘాటించడం కూడా కేస్ వర్కర్‌కు చాలా ముఖ్యం.

***నోట్:*** *సామాజిక కేసువర్కర్ బాధిత బాలలను జాగ్రత్తగా చూసుకుంటూ సమగ్ర పద్ధతిలో క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ ద్వారా సహాయం చేస్తారు. కాబట్టి తమ స్వీయ భద్రత గురించి కూడా జాగ్రత్త తీసుకోవాలి. తరచుగా, గాయంతో బాధపడుతున్న వారితో పనిచేసే వ్యక్తులు, ద్వితీయ లేదా ప్రమాదకరమైన గాయం తాలూకు భావోద్వేగాలను అనుభవిస్తుంటారు. ఒక కేసువర్కర్ ఆరోగ్యకరమైన మనస్సుడైతేనే తనను ఆశ్రయించియున్న బాలలకు సహాయం చేయగలుగుతాడు. కేసువర్కర్ చురుకైన, సుదీర్ఘమైన సహాయ వ్యవస్థను కొనసాగించడానికి కేసులతో ఎక్కువ భారం తనపై పడకుండా చూసుకోవాలి. ఇలాంటి స్థితిని అనుభవించే వ్యక్తులతో సహాయక బృందంతో భాగం కావడం, స్వీయ-సంరక్షణ కార్యక్రమాన్ని అనుసరించడం కూడా కేసువర్కర్ వ్యక్తిగత మానసిక శ్రేయస్సును నిర్ధారించడానికి అవసరమని సిఫార్సు చేస్తున్నాము.*





The Girls Advocacy Alliance (GAA) is a global initiative of Plan International – Plan Netherlands, Terre des Hommes Netherlands and Defence for Children – ECPAT Netherlands. It is aimed at contributing towards 'Equal rights and opportunities to girls and young women' and inclusive economic growth in ten countries, spread across Asia and Africa region. The programme lays emphasis on the elimination of violence against girls and young women and their economic exclusion as policy priorities.

In India, this initiative is led by Plan India and Terre des Hommes Netherlands in partnership with Mahita, RAIDS and Shramika Vikasa Kendram (SVK) in Andhra Pradesh and Telangana. Its main focus is on prevention of child marriages, child trafficking and promotion of secondary education among girls and Job Oriented Vocational Training (JOVT) among young women. It endeavors to create and environment where girls and young women can carve a life of self-reliance, dignity and financial independence.

Terre des Hommes Netherlands, is a proactive international non-governmental organization. Since 1965, TdH Netherlands has protected tens of millions of children from violence, labor, trafficking, sexual exploitation, malnutrition and health issues. The organization is working towards a world where all children have a decent life and can grow up to be independent adults.

GIRLS ADVOCACY ALLIANCE

terre des hommes
stops child exploitation

**GAA - A.P Partners:**

RAIDS HELP HANDS

**GAA - Telangana Partners:**

Shramika Vikasa Kendram SCOPE RD